సామాన్యుడి ఆయుధం

# ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 267 పేజీలు: 8 శనివారం 8 -2-2025 వెల: 5/రూ -



విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్, 89193 45606


## 9 గంటలపాటు విచారణ.. ఆవెంటనే ఆర్జీవీకి మరో షాక్



దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు మరో షాక్ తగిలింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటో మార్ఫింగ్ కేసులో శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్లో ఆయనను దాదాపు 9 గంటల విచారించారు. అయితే విచారణ అనంతరం బయటకు వచ్చిన ఆర్జీవీకి గుంటూరు సీఐడీ పోలీసులు పెద్ద షాక్ ఇచ్చారు.అమ్మ రాజ్యంలో కడప రెడ్లు సినిమాకు సంబంధించి గుంటూరు సీఐడీ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ నెల 10న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

# నేడే ఢిల్లీ ఎన్నికల ఫలితాలు

ఓట్ల లెక్కింపునకు పూర్తయిన ఏర్పాట్లు

వరుసగా మూడోసారి విజయంపై 'ఆప్' ధీమా

అధికారం బీజేపీదేనని వెల్లడించిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు

న్యూఢిల్లీ: హస్తిన అధికార పీఠం ఎవరికి దక్కుతుందో మరికొన్ని గంటల్లో తేలిపోనుంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడి కానున్నాయి. ఓట్ల లెక్కింపు కోసం ఎన్నికల సంఘం అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. 19 కౌంటింగ్ కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుంచి లెక్కింపు ప్రారంభం కానుంది. ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఈ నెల 5న ఒకే విడతలో ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఈసారి ఎన్నికల్లో 60.54 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది.

## 24 నుంచి ఏపి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

ఉభయసభల్లో గవర్నర్ ప్రసంగం

తొలిసారి బడ్జెట్ ప్రవేశ పెడుతున్న మంత్రి కేశవ్

అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 24 నుంచి జరగనున్నాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు తెరలేవనుంది. ఈ నెల 27న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు

2లో

## ఎటూ తేలని బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక

పార్టీ ఇన్‌చార్జి సునీల్ బన్సల్ రాష్ట్ర పర్యటన వాయిదా

నేతల నుంచి అభిప్రాయాల సేకరణ ప్రక్రియ పెండింగ్

ఇంకా 19 సంస్థాగత జిల్లాలకు ఖరారు కాని అధ్యక్షులు

పార్టీ ఎన్నికల పర్యవేక్షకులు కూడా అభిప్రాయాలు తెలుసుకున్నాకే అధ్యక్షుడి ఎంపిక

2లో

## 10న ఫ్రాన్స్‌కు.. 12న అమెరికాకు

ప్రధాని మోదీ విదేశీ పర్యటనలు ఖరారు

ఇమ్మానుయేల్ మాక్రాన్‌తో కలిసి ఏఐ సదస్సుకు

డొనాల్డ్ ట్రంప్‌తో ద్వైపాక్షిక చర్చలు

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటన ఖరారయ్యింది. ఆయన ఈ నెల 10 నుంచి 12వ తేదీ దాకా ఫ్రాన్స్‌లో 13వ తేదీల్లో అమెరికాలో పర్యటిస్తారు. భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ శుక్రవారం ఈ విషయం వెల్లడించారు.




# 24 నుంచి ఎపి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో చర్చ చేపట్టనున్నారు. తొలిసారిగా ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలను మొత్తం 15 పని దినాల పాటు నిర్వహించాలనే యోచనలో కూటమి ప్రభుత్వం ఉంది. మొదటి రోజు బీఏసీ సమావేశం తర్వాత సభ జరిగే రోజుల సంఖ్యపై స్పష్టత రానుంది. ఫిబ్రవరి 28న బ్జడెట్ ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో, సభకు పూర్తి స్థాయి సబ్జెక్టుతో సిద్ధమై రావాలని సీఎం చంద్రబాబు మంత్రులకు స్పష్టం చేశారు. సాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేమని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని తాను విశ్వసిస్తానని అన్నారు. ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రుల ర్యాంకులపై గురువారం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే తమ ఆలోచనగా పేర్కొన్నారు. అందులో భాగంగానే ౖ÷ళ్లై క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చామని తెలిపారు. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదన్నారు. ఎవరినీ తక్కువ చేయడానికి కాదని సీఎం స్పష్టం చేశారు. 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా క్యాబినెట్ సహచర మంత్రులమంతా పనిచేస్తున్నాం. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాం. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్టాన్ని అగ్రగామిగా నిలబెట్టగలమని, ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు.

# నేడే ఢిల్లీ ఎన్నికల ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. తాము వరుసగా మూడోసారి విజయం సాధించడం తథ్యమని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆ పార్టీ 2015లో 67 సీట్లు, 2020లో 62 స్థానాలు గెలుచుకుంది. అయితే, ఈసారి బీజేపీకి విజయావకాశాలు అధికంగా ఉన్నట్లు మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు స్పష్టంచేశాయి. ఢిల్లీలో 26 ఏళ్ల తర్వాత కమలం పార్టీ మళ్లీ అధికారంలోకి రాబోతోందని అంచనా వేశాయి. వరుసగా రెండుసార్లు ఘోర పరాజయం మూటగట్టుకున్న కాంగ్రెస్ ఈసారి ఆప్, బీజేపీలతో గట్టిగానే తలపడింది. అధికారం దక్కకపోయినా కొన్ని సీట్లయినా వస్తాయని కాంగ్రెస్ నేతలు ఆశలు పెట్టుకున్నారు.

**కేజ్రీవాల్ ఇంటికి ఏసీబీ అధికారులు**

ఓట్ల లెక్కింపునకు ఒక్కరోజు ముందు ఢిల్లీలో హైడ్రామా చోటుచేసుకుంది. బీజేపీ 'ఆపరేషన్ కమలం' ప్రారంభించిందని, తమ అభ్యర్థులను ప్రలోభపెట్టడానికి ప్రయత్నిస్తోందని, ఒక్కొక్కరికి రూ.15 కోట్ల చొప్పున నగదు, మంత్రి పదవులు ఇవ్వజూపిందని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించడం సంచలనం సృష్టించింది. అధికారం సొంతం చేసుకోవడానికి బీజేపీ అడ్డదారులు తొక్కుతోందని ఆయన మండిపడ్డారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలపై బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని, క్షమాపణ చెప్పాలని, లేకపోతే చట్టపరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె.సక్సేనాకు సైతం ఫిర్యాదు చేశారు. కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై వి.కె.సక్సేనా స్పందించారు. నిజాలు నిగ్గుతేల్చడానికి ఏసీబీ దర్యాప్తు జరపాలని శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. దాంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. ఫిరోజ్‌షా రోడ్డులోని కేజ్రీవాల్ నివాసానికి చేరుకున్నారు. ఆ సమయంలో ఆయన అందుబాటులోకి రాలేదు. దాంతో అధికారులు లీగల్ నోటీసు జారీ చేశారు. ఆరోపణలకు ఆధారాలు సమర్పించాలని పేర్కొన్నారు.

# ఎటూ తేలని బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక

హైదరాబాద్: రాష్ట్ర బీజేపీ కొత్త అధ్యక్షుడ ఎన్నిక ఎటూ తేలడం లేదు. అధ్యక్షుడిగా ఎవరిని నియమించాలనే దానిపై స్థానిక నేతల అభిప్రాయాలు తెలుసుకునేందుకు శనివారం ఇక్కడకు రావాల్సిన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల పర్యటన వాయిదా పడింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడనుండగా, బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయనే అంచనాల నేపథ్యంలో బన్సల్‌ను ఢిల్లీలోనే ఉండాలని జాతీయ నాయకత్వం సూచించినట్టు సమాచారం. పార్టీకి సంబంధించి రాష్టాన్ని 38 సంస్థాగత జిల్లాలుగా బీజేపీ విభజించింది.వాటిలో 19 జిల్లాలకు అంటే సగం జిల్లాలకు అధ్యక్షులను, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులను ఎంపిక చేశారు. దీంతో రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు మార్గం సుగమం అయ్యింది. ఈ ఎన్నికకు సంబంధించిన ఓటర్ల జాబితాను రాష్ట్ర నాయకత్వం సిద్ధం చేశాక తదుపరి కార్యాచరణను చేపట్టనున్నారు. అయితే తొలుత జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల నుంచి బన్సల్ అభిప్రాయాలు సేకరించాల్సి ఉంది. ఆ తర్వాత రాష్ట్ర ఎన్నికల పర్యవేక్షకులు, కేంద్రమంత్రి శోభా కరాంద్లజే అధ్యక్షుడి నియామకానికి సంబంధించి మరోసారి రాష్ట్ర నాయకుల నుంచి అభిప్రాయ సేకరణ జరుపుతారు. ఈమె నుంచి ఇందుకు సంబంధించిన వివరాలు అందాక, రాష్ట్ర అధ్యక్షుడి పేరును జాతీయ నాయకత్వం ప్రకటిస్తుందని పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నారు. రాష్ట్ర అధ్యక్షుడి పదవి కోసం బీజేపీలో పాత%-%కొత్త నేతల మధ్య పోటీ తీవ్రంగా సాగుతోంది. ఎన్నో ఏళ్ల నుంచి పార్టీని నమ్ముకుని ఉన్న, బలమైన సైద్ధాంతిక నేపథ్యమున్న వారికే అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని పాత నాయకులు కోరుతున్నారు. ఇటీవల కొందరు నాయకులు ఢిల్లీ కూడా వెళ్లి మరోసారి జాతీయ నేతలకు ఈ విషయం విన్నవించినట్టు తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రంలో పార్టీ మరింత విస్తరించి, వచ్చే ఎన్నికల్లో అధికారం లోనికి రావాలంటే ప్రజల గుర్తింపుతో పాటు రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన వారికి అవకాశం కల్పించాలని ఇటీవలి మూడు, నాలుగేళ్ల కాలంలో పార్టీలో చేరిన కొత్త నాయకులు గట్టిగా కోరుతున్నారు.జాతీయ నాయకత్వం సైతం ఈసారి కొత్త వారికి అవకాశం కల్పిస్తే ఎలా ఉంటుందనే కోణంలో సమాలోచనలు జరుపుతున్నట్టు పార్టీలో ప్రచారం జరుగుతోంది.

# 10న ఫ్రాన్స్‌కు.. 12న అమెరికాకు

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్‌తో కలిసి కృత్రిమ మేధ(ఏఐ) కార్యాచరణ సదస్సులో మోదీ పాల్గొంటారని చెప్పారు. అలాగే ఇండియా ఫ్రాన్స్ సీఈఓల సదస్సుకు హాజరవుతారని అన్నారు. ఫ్రాన్స్‌లోని ఇంటర్నేషనల్ థర్మోన్యూక్లియర్ ఎక్స్‌పరిమెంటల్ రియాక్టర్‌ను మోదీ సందర్శిస్తారని వెల్లడించారు.అమెరికా పర్యటనలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధానమంత్రి సమావేశమవుతారని పేర్కొన్నారు. మోదీ పర్యటనతో భారత్%-%అమెరికా ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయని తెలియజేశారు. ఇరుదేశాల మధ్య పరస్పర సంబంధాలు, ద్వైపాక్షిక అంశాలు, కీలక రంగాల్లో భాగస్వామ్యంపై మోదీ, ట్రంప్ చర్చిస్తారని వివరించారు. అమెరికాలో ట్రంప్ ప్రభుత్వం కొలువుదీరిన మూడు వారాల్లోపే నరేంద్ర మోదీకి ఆహ్వానం అందిందని అన్నారు. తమ దేశంలో పర్యటించాల్సిందిగా ట్రంప్ ప్రభుత్వం ఆయనను ఆహ్వానించిందని చెప్పారు. ఇండియాతో భాగస్వామ్యానికి అమెరికా ఇస్తున్న ప్రాధాన్యతకు ఇదొక ప్రతీక అని విక్రమ్ మిస్త్రీ వివరించారు.

**ట్రంప్‌ను ఒప్పిస్తారా?**

డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి పగ్గాలు చేపట్టిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారిగా అమెరికాలో అడుగుపెట్టబోతున్నారు. వారిద్దరి భేటీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అమెరికాలో నివసిస్తున్న భారతీయ అక్రమ వలసదార్లను వెనక్కి పంపిస్తున్న సమయంలో మోదీ, ట్రంప్ సమావేశం కాబోతున్నారు. భారత్%-%అమెరికా మధ్య వ్యాపారం, వాణిజ్యం, రక్షణ, ప్రాంతీయ భద్రత వంటి కీలక అంశాలపై వారు విస్తృతంగా చర్చించబోతున్నట్లు సమాచారం. ఇరు దేశాల నడుమ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై వారు ప్రత్యేకంగా దృష్టి పెట్టే అవకాశం ఉంది. ఇంధన భద్రత, కృత్రిమ మేధ(ఐఏ) వంటి రంగాల్లో పరస్పరం సహకరించుకొనేలా నిర్ణయం తీసుకోవచ్చు. అక్రమ వలసదార్ల సమస్యను పరిష్కరించే విషయంలో ట్రంప్ ప్రభుత్వం చురుగ్గా పని చేస్తున్న సంగతి తెలిసిందే. మోదీతో భేటీలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చే వీలుంది. భారతీయ అక్రమ వలసదార్లపై కఠినంగా వ్యవహరించకుండా మోదీ తన మిత్రుడైన ట్రంప్‌ను ఒప్పిస్తారా? అనేది వేచి చూడాలి. అమెరికాలో ఎలాన్ మస్క్ సహా ప్రముఖ వ్యాపారవేత్తలతో మోదీ సమావేశం కానున్నారు.

**ట్రంప్ ప్రియమిత్రుడు..మోదీ గొప్ప నాయకుడు**

ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆయనతో మాట్లాడిన అతికొద్ది మంది ప్రపంచ దేశాల నేతల్లో మోదీ కూడా ఉన్నారు. గతవారం కూడా ఇరువురు నేతలు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. వలసలు, భద్రత, వాణిజ్య సంబంధాలపై వారు చర్చించుకున్నారు. ట్రంప్, మోదీ మధ్య ఫలవంతమైన చర్చలు జరిగాయని వైట్‌హౌస్ ప్రకటించింది. ట్రంప్‌తో మోదీకి చక్కటి స్నేహ సంబంధాలు ఉన్నాయి. ట్రంప్ తనకు ప్రియమిత్రుడు అని మోదీ చెబుతుంటారు. మోదీ గొప్ప నాయకుడు అని ట్రంప్ సైతం ప్రశంసించారు. అయితే, ఇండియాలో అమెరికా ఉత్పత్తులపై టారిఫ్‌లు అధికంగా విధిస్తున్నారని ట్రంప్ ఆక్షేపించారు. ఇండియాను టారిఫ్ కింగ్‌గా అభివర్ణించారు. గత వారం భారత పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ట్రంప్ వ్యాఖ్యల ప్రభావం కనిపించింది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే కొన్ని రకాల మోటార్ సైకిళ్లతోపాటు పలు ఉత్పత్తులపై టారిఫ్‌ను ప్రభుత్వం రద్దు చేసింది. మోదీ చివరిసారిగా 2024 సెప్టెంబర్‌లో అమెరికాలో పర్యటించారు. క్వాడ్ దేశాల అధినేతల సదస్సులో పాల్గొన్నారు.

# మహారాష్ట్ర ఎన్నికల్లో భారీ అక్రమాలు

న్యూఢిల్లీ: మహారాష్ట్ర ఎన్నికల్లో భారీ అవకతవకలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. రాష్ట్రంలోని వయోజనుల కంటే నమోదైన ఓటర్లే ఎక్కువమంది ఉన్నారన్నారు. అయిదేళ్ల క్రితం కంటే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య ఐదు నెలల కాలంలో ఎక్కువ మంది పేర్లను జాబితాలో చేర్చారని చెప్పారు. 2024లో జరిగిన లోక్‌సభ ఎన్ని కలు, అసెంబ్లీ ఎన్నికలనాటి ఓటరు జాబి తాను ఇవ్వాలంటూ రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్‌లు, శివసేన(యూబీటీ), ఎన్‌సీపీ(ఎస్‌పీ)లు కోరినా ఈసీ ఇప్పటి వరకు స్పందించలేదని ఆయన తెలిపారు. దీనిపై తాము చట్ట ప్రకారం ముందుకెళతామని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ శుక్రవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో శివసేన(యూబీటీ) నేత సంజయ్ రౌత్, ఎన్‌సీపీ(ఎస్‌పీ)నేత సుప్రియా సూలేలతో కలిసి మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో చాలా మంది ఓటర్ల పేర్ల తొలగింపు లేక బదిలీ చేశారని, వీరిలో ఎక్కువ మంది దళితులు, గిరిజనులు, మైనారిటీ వర్గాల వారే ఉన్నారని రాహుల్ వివరించారు. కొత్తగా చేర్చిన ఓటర్ల కంటే తొలగింపునకు గురైన పేర్లే ఎక్కువగా ఉన్నాయని ప్రతిపక్ష పార్టీలు అనుమానిస్తున్నాయని ఆయన చెప్పారు.

'మహారాష్ట్ర ఎన్నికలకు(%మీఖ్రుతిీఖంర్త్రీతీఖ వశ్రీవషిఅశీఅ%)సంబంధించి ఈసీని పలు ప్రశ్నలు అడిగాం. 2019 విధాన సభ ఎన్నికలు, 2024 లోక్‌సభ ఎన్నికల మధ్యలో ఐదేళ్ల వ్యవధిలో మహారాష్ట్రలో 32 లక్షల ఓటర్ల పేర్లను చేర్చారు. అయితే, 2024 లోక్‌సభ ఎన్నికలు, 2024 అసెంబ్లీ ఎన్నికలకు గాను కేవలం ఐదు నెల్ల వ్యవధిలో ఏకంగా 39 లక్షల కొత్త ఓటర్ల పేర్లు చేరాయి'అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత అంత స్వల్ప వ్యవధిలో అంత ఎక్కువ మంది ఓటర్లను కొత్తగా ఎలా చేర్చారు? ఈ 39 లక్షల మంది ఓటర్లు ఎవరు? 39 లక్షల మంది హిమాచల్ ప్రదేశ్ మొత్తం జనాభాతో సమానం. అయిదేళ్లలో కంటే కేవలం ఐదు నెలల్లో మహారాష్ట్రలో ఈసీ ఎక్కువ మంది ఓటర్లు ఎందుకు చేర్చింది?'అని ఆయన ప్రశ్నించారు.

**కొత్త ఓట్లు బీజేపీ ఖాతాలోకే**

మహారాష్ట్రలో వయోజనుల జనాభా 9.54 కోట్లు. అసెంబ్లీ ఎన్నికల నాటికి ఓటర్ల సంఖ్య 9.7 కోట్లు. మహారాష్ట్రలోని మొత్తం వయోజనుల కంటే నమోదైన ఓటర్లు ఎక్కువ మంది ఉండటం ఎలా సాధ్యమని ఆయన సందేహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాల ఓటు బ్యాంకు యథాతథంగా ఉండగా కొత్తగా చేరిన ఓటర్లలో ఎక్కువ మంది బీజేపీకే ఓటేశారన్నారు. ఉదాహరణకు కంతీ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి సాధించిన మెజారిటీ కొత్తగా చేరిన ఓటర్ల సంఖ్యతో సమానంగా ఉందని ఆయన వివరించారు. అదేవిధంగా, లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో మూడు ప్రధాన ప్రతిపక్షాలకు పడిన ఓట్ల సంఖ్యలో ఎలాంటి తగ్గుదల నమోదు కాలేదని కూడా ఆయన చెప్పారు. తమ ప్రశ్నలకు ఈసీ ఎందుకు బదులివ్వడం లేదన్నారు. పారదర్శకంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఈసీకుందన్నారు. లేకుంటే తమ తదుపరి చర్య న్యాయస్థానాలను ఆశ్రయించడమేనని స్పష్టం చేశారు. శివసేన(యూబీటీ) నేత సంజయ్ రౌత్ మాట్లాడుతూ...'ఈసీ సజీవంగా, సొంతంగా పనిచేయగలిగి ఉంటే రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు సమాధానం ఇస్తుంది. లేదంటే కేంద్ర ప్రభుత్వానికి అది బానిసగా మారినట్లే భావించాల్సి ఉంటుంది. ప్రభుత్వ సంకెళ్ల నుంచి ఈసీ బయటకు రావాలి'అని అన్నారు.

# కేటీఆర్‌కు అరుదైన గౌరవం

హైదరాబాద్: బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మాజీ మంత్రి కేటీఆర్‌కు మరో అరుదైన గౌరవం లభించింది. అమెరికాలోని ఇల్లినాయిస్ రాష్ట్రం, ఇవాన్‌స్టన్‌లోని ప్రతిష్ఠాత్మక నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీలో ఏప్రిల్ 19న జరిగే 'కెల్లాగ్ ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్-2025'కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించాలని కేటీఆర్‌కు కేఐబీసీ వైస్ ప్రెసిడెంట్ చెనాక్షా గోరేంట్ల లేఖ రాశారు. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా కేటీఆర్ పదేండ్లలో రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దిన తీరు ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. టీ-హబ్, టీ-వర్క్స్, వీ-హబ్ వంటి వినూత్న ఆలోచనలతో తెలంగాణలో సరికొత్త స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందిందని, అది దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచిందని గుర్తుచేశారు. ప్రపంచ ఇన్నోవేషన్ హబ్‌గా హైదరాబాద్ ప్రత్యేక గుర్తింపు సాధించడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని, తెలంగాణ వేదికగా భారత్‌లో పెరిగిన ఈ స్టార్టప్ ఎకో సిస్టమ్ గురించి, సాంకేతికరంగంలో వస్తున్న ఆ విప్లవాత్మక మార్పుల గురించి మరింత తెలుసుకోవాలని అమెరికాలోని బిజినెస్ సూల్ విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తెలిపారు.ప్రపంచ దిగ్గజ కంపెనీలు తెలంగాణకు వచ్చి పెట్టుబడులు పెట్టేలా వారిని కేటీఆర్ మెప్పించి ఒప్పించిన తీరు అందరికీ ఆదర్శమని చెనాక్షా పేరొన్నారు. ఈ డిజిటల్ యుగంలో యువతకు హైదరాబాద్‌ను ఉపాధి అవకాశాలగనిగా తీర్చిదిద్దడం అద్భుతమని కొనియాడారు. ఔత్సాహికులైన యువతను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కేటీఆర్ వేసిన ప్రణాళికలు తెలంగాణలో గొప్ప ఫలితాలు సాధించాయని వివరించారు. పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించడం ద్వారా కేటీఆర్ పదేండ్లలో రాష్ట్ర ఆర్థిక ప్రగతికి కూడా బంగారు బాటలు వేశారని అభినందించారు.స్వల్ప కాలంలోనే కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి సాధించేందుకు కేటీఆర్ తీసుకున్న అనేక నిర్ణయాలు కీలకపాత్ర పోషించాయని గుర్తుచేశారు.

# కులగణన ఆధారంగానే స్థానిక సంస్థల్లో సీట్లు

న్యూఢిల్లీ: రాష్ట్ర ప్రభుత్వంలోగానీ, పార్టీలోగానీ ఇకముందు తీసుకునే విధానపర నిర్ణయాలన్నింటికీ కులగణన ప్రాతిపదికగా ఉండాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తో తెలంగాణ కాంగ్రెస్ నేతలు జరిపిన భేటీలో నిర్ణయించినట్టు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వం అమలు చేసే పథకాలు, నిధుల కేటాయింపుల్లో కులగణన లెక్కలను కొలమానంగా తీసుకుని ముందుకెళ్లాలని.. స్థానిక సంస్థల ఎన్నికలు మొదలు నామినేటెడ్ పోస్టులు, పీసీసీ పదవుల భర్తీ దాకా ఇదే ఫార్ములాను అనుసరించాలని నిశ్చయానికి వచ్చినట్టు తెలిపాయి.రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణతో పాటు పలు రాజకీయ అంశాలపై చర్చించేందుకు ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ తదితరులు శు క్రవారం ఖర్గేతో భేటీ అయ్యారు. పార్లమెంట్‌లోని ఖర్గే కార్యాలయంలో సుమారు గంటన్నర పాటు జరిగిన ఈ సమావేశంలో వివిధ అంశాలపై కూలంకషంగా చర్చించారు. అనంతరం పీసీసీ కూర్పుపై కేసీ వేణుగోపాల్‌తోనూ నేతలు విడివిడిగా భేటీ అయి తమ అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణలకు అసెంబ్లీ ఆమోదం తెలిపిన అంశాన్ని రాష్ట్ర నేతలు ఖర్గేకు వివరించారు. దీనిపై రాష్ట్రంలోని నిమ్న వర్గాల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ అంశాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి మూడు, నాలుగు జిల్లాలకు కలిపి ఒక సభను ఏర్పాటు చేస్తామని.. ఆ సభలకు హాజరుకావాలని ఖర్గేను కోరారు. ఇందులో ఎస్సీ వర్గీకరణ అంశంపై గజ్వేల్‌లో నిర్వహించే సభకు వచ్చేందుకు ఖర్గే ఒకే చెప్పినట్టు తెలిసింది."జనాభా ప్రాతిపదికన అందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నది నాతోపాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రధాన ఉద్దేశం. కులగణనతో ఆయా వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని మేం విశ్వసిస్తున్నాం. విద్య, ఉద్యోగం, ఉపాధి, నిధుల కేటాయింపులలో ఓబీసీ, గిరిజన, దళితులు, మైనార్టీలకు ప్రయోజనం చేకూరేలా నిర్ణయాలు ఉండాలి..."అని ఖర్గే సూచించారని సమాచారం.తెలంగాణలో కులగణన, దాని ఆధారంగా అమలు చేసే అంశాలు దేశానికే దిక్సూచిగా నిలవాలని పేర్కొన్నారని పార్టీ నేతలు చెబుతున్నారు. ఎస్సీ వర్గీకరణ అంశాన్ని సైతం ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వర్గీకరణను పూర్తి చేసిన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర నేతలకు ఖర్గే సూచించినట్టు తెలిసింది. ఇటీవల కొందరు ఎమ్మెల్యేల ప్రత్యేక భేటీ అంశం కూడా ఖర్గే వద్ద ప్రధానంగా ప్రస్తావనకు వచ్చినట్టు తెలిసింది. ఒకరిద్దరు మంత్రుల తీరు నచ్చక జరిగిన ఈ భేటీతో ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయని.. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ దీన్ని ప్రజల్లో తీవ్రస్థాయిలో చర్చకు పెట్టిందని నేతలు ప్రస్తావించారని సమాచారం. అయితే దీనిపై ఇప్పటికే ఎమ్మెల్యేలతో మాట్లాడామని... ఏ విషయమైనా నేరుగా తమతోగానీ, అధిష్టానం పెద్దలతోగానీ మాట్లాడొచ్చని సూచించామని దీపాదాస్ మున్షీ, రేవంత్‌రెడ్డి వివరించినట్టు తెలిసింది.ఈ క్రమంలో ఎమ్మెల్యేల్లో అసంతృప్తి రానివ్వొద్దని, వారితో ఎప్పటికప్పుడు చర్చించుకోవాలని, రెండు, మూడు నెలలకోసారి సీఎల్పీ భేటీలు నిర్వహించుకోవాలని ఖర్గే సూచించారని సమాచారం. బీఆర్ఎస్ బలంగా ఉన్న నేపథ్యంలో ఎలాంటి వదంతులు, తప్పుడు సంకేతాలకు ఆస్కారం ఇవ్వకూడదని స్పష్టం చేసినట్టు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికలు పాలనకు పరీక్ష అని.. ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఖర్గే పేర్కొన్నట్టు తెలిసింది.

# 9 గంటలపాటు విచారణ.. ఆవెంటనే ఆర్జీవీకి మరో షాక్

9 గంటల్లో 50 ప్రశ్నలు..కాగా, ఫోటో మార్ఫింగ్ కేసులో గుంటూరు పోలీసులు జరిపిన విచారణలో వర్మపై మొత్తం 50 ప్రశ్నలు సంధించారు. అందులో 44 ప్రశ్నలకు రామ్ గోపాల్ వర్మ సమాధానాలు ఇచ్చారు. ఈ క్రమంలో రామ్ గోపాల్ వర్మ వాంగ్మూలాలను నమోదు చేసుకున్న పోలీసులు మరోసారి విచారణకు రావాలని సూచించారు. దీంతో ఆయన రాత్రి 10 గంటల సమయంలో పోలీస్ స్టేషన్ నుంచి బయటకు వచ్చారు. ఈ క్రమంలో గుంటూరు సీఐడీ పోలీసులు ఆర్జీవీకి మరో ఫలక్ ఇచ్చారు.

అస్త్రం ప్రజల
శనివారం
8-2-2025

# కస్తూర్బిభాలో ఆహారం విసతుల్యం కాలేదు





## జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు, అస్త్రం ప్రతినిధి :** వై రామవరం మండలం చవిటి దిబ్బలు కస్తూరిబా పాఠశాలలో ఎటువంటి ఫుడ్ పాయిజనింగ్, నీటి కాలుష్యం జరగలేదని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. 14 మంది కస్తూర్బా విద్యార్థినులకు అస్వస్థత అనే శీర్షికన వివిధ దిన పత్రికలలో వచ్చిన వార్తకు కలెక్టర్ స్పందించారు. పై వార్తకు జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ వెంటనే స్పందించి సమగ్ర శిక్ష ఏపీసీ స్వామినాయుడు, ఉప విద్యశాఖాధికారి మల్లేశ్వర రావు, అదనపు డిఎమ్ హెచ్ ఓ డా. శిరీషను విచారణ జరిపి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో విచారణ జరిపిన అధికారుల నివేదిక ప్రకారం, ఈనెల 5వ తేదిన శ్రావ్య అనే 9వ తరగతి విద్యార్థినికి వాంతులు అవటంతో చవిటి దిబ్బలు పీహెచ్సీ కి తీసుకుని వెళ్ళటం జరిగిందనీ, అదే విధంగా మిగతా 13 మంది విద్యార్థినిలకు వేరు వేరు కారణములతో జలుబు, దగ్గు, జ్వరము, వాంతులు, విరేచనాలు లాంటి లక్షణాలు కనిపెట్టడంతో వారందరినీ చవిటిదిబ్బలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి డాక్టర్ ద్వారా పరీక్ష చేయిపించి మందులు ఇప్పించుట జరిగిందనీ కలెక్టర్ స్పష్టం చేసారు. 9వ తరగతి విద్యార్థిని ఎస్. శ్రావ్య ను గవర్న మెంట్ హాస్పిటల్ రాజమండ్రి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం ప్రవైటు హాస్పటల్కు పంపించి ఐసియు లో చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ఈనెల ఆరవ తేదీన ఆరుగురు విద్యార్థినిలు, 7న ముగ్గురు విద్యార్థినిలు మొత్తం కలిసి 9 మంది విద్యార్థినిలు వేరు వేరు కారణాలతో ఇబ్బందులు పడుతున్ననందున చవిటి దిబ్బలు పిహెచ్సిలో అబ్జర్వేషన్ నిమిత్తం ఉంచవలసీనిదిగా అడిసినల్ డిఎం అండ్ హెచ్ఓ రంపచోడవరం వారు సూచించడ జరిగిందనీ, వారందరి ఆరోగ్య స్థితి నిలకడగా ఉందని ఎటు వంటి ప్రమాదము లేదని అదనపు డిఎం అండ్ హెచ్ఓ రంపచోడవరం తెలియజేసారని కలెక్టర్ వివరించారు. కెజిబీవీ లో ఎటువంటి ఫుడ్ ఫాయిజనింగ్ గానీ, వాటర్ కంటామనేషన్ గానీ జరగ లేదని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థినిలు అందరికి వైద్య ఆరోగ్య, టైఫాయిడ్, మలేరియా వంటి పరీక్షలునిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలియజేశారు. ఎవరికీ ఎటువంటి సమస్య లేదని వారందరనీ ఒకటి రెండు రోజులలో డిశ్చార్జ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చవిటి దిబ్బలు కేజీబీవీలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందించడం జరుగుతో%శీ%దని, అదేవిధంగా ఎప్పటికప్పుడు విద్యార్థుల క్షేమ సమాచారాన్ని తెలుసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు గానీ, వారి తల్లిదండంద్రులు లేదా సంరక్షకులు అబదోళన చెందవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.

# నిత్యావసర సరుకులు పంపిణి

## గిరిజనులు పరిశుభ్రత పాటించాలి. కె, కృష్ణకుమారి

**డుంబ్రిగుడ, అస్త్రం ప్రతినిధి:** ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత తో పాటు నిత్యవసర సరుకులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మానవ హక్కుల నిరోధక కమిటీ సభ్యురాలు కే కృష్ణకుమారి సూచించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడమండలంలోని గిరిజనగ్రామాలలో ప్రజలు నిత్యవసర సరుకులు శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్రాథమిక పరిశుభ్రతను ఆరోగ్య పరిశుభ్రతను పాటించకపోవడం వల్ల జబ్బులు జ్వరాలు వంటి ఎన్నో రోగాలు వస్తున్నాయనిఈ విషయాలను గిరిజన ప్రజలకు అవగాహన కల్పించి జీవన విధానంలో మార్పు కోసం మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కే కృష్ణకుమారి శుక్రవారం డుంబ్రిగుడ మండల కుక్కుడ బెడ్డ గ్రామని అశ్రాయించి ఆదిమ జాతి గిరిజనులకు నిత్యవసర సరుకులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని పరిసరాల పరిశుభ్రంగా నిత్యం ఉంచుకొని ప్రధానంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చెప్పారు గ్రామంలో ఎటువంటి జబ్బు జ్వరాలు వచ్చిన తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆశ్రయించి మందు మాకు వాడాలన్నారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.






# అఖిలపక్ష మన్యం రాష్ట్ర బందు జయప్రదం చేయండి: పాచి పెంట చిన్నస్వామి

డుంబ్రిగుడ, అస్త్రం ప్రతినిధి: ఈనెల 11 12 నిర్వహించు అఖిలపక్ష బందును జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ నేత పాచిపెంట చిన్నస్వామి కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వేలి నియోజకవర్గము కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివాసులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులు చట్టాల పైన ఒక బాధ్యత గల ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 1/70 చట్టం గిరిజనుల కవచం లాంటి చట్టాన్ని చట్టం సవరించాలి గిరిజన ప్రాంతంలో త్రీ స్టార్ ఫైవ్ స్టార్ హొటల్ ను కట్టాలి కోట్ల రూపాయల పెట్టుబడిదారులు రావటం లేదు అంటే 1/ 70 చట్టం అడ్డు వస్తుందని వ్యాక్యాలు చేయటం చాలా దురదృష్టకరం అన్నారు. దీనికి నిరసనగా ఈనెల 11 12 న మన్యం రాష్ట్ర అఖిలపక్ష బందుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని,కూటమి తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకముగా మరొక ఏ ఇతర రాజకీయ పార్టీ నుండి గాని ప్రభుత్వ అధికారి నుండి గాని ఆదివాసుల హక్కుల చట్టానికి జోలికి రాకుండా ఉండే విధంగా వారికి గుండెల్లో రైలు ఇంజన్లు పరుగులెత్తించేవిధంగా ఉండాలని, గిరిజన ప్రజానికము విద్యార్థి సంఘము ఉద్యోగ సంఘము కార్మిక సంఘము ప్రజా సంఘాలు కాంగ్రెస్ పార్టీఅనుబంధ సంఘాలు ప్రతి ఒక్క గిరిజన పౌరుడు ఈ బందుకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి భగత్ రామ్, యూత్ కాంగ్రెస్ నాయకులు బురిడీ దుక్కు, కో రామచందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలి

## పలు అంశాలపై నోడల్ అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్టణం, ఉత్తరాంధ్ర బ్యూరో:** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలని, అన్ని రకాల కార్యకలాపాలను అత్యంత సజావుగా, పారదర్శకంగా నిర్వహించాలని నోడల్ అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. నామినేషన్లు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, వసతుల కల్పన, జాబితాల తయారీ, సిబ్బంది కేటాయింపు, వివిధ రకాల విధుల నిర్వహణ తదితర అంశాలపై శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని, అనుమతుల జారీ విషయంలో చురుగ్గా వ్యవహరించాలని, సింగిల్ విండో విధానం పాటించాలని సూచించారు. ఆయా నోడల్ అధికారులు ఇప్పటి వరకు చేపట్టిన చర్యల గురించి ఆరా తీసిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. మరింత జాగ్రత్తగా ఉండాలని, ఎవరికి అప్పగించిన బాధ్యతలను వారు తు.చ. తప్పకుండా నిర్వర్తించాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. సాంకేతికపరమైన అంశాల్లో ఆచితూచి వ్యవహరించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని అన్ని కార్యకలాపాలను నిర్వహించాలని హితవు పలికారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే సిబ్బంది తరలింపు, ఇతర ఎన్నికల సామగ్రి తరలింపు తదితర అవసరాలకు రవాణా సదుపాయం ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద వసతులు కల్పించాలని సూచించారు. సమావేశానికి హాజరైన అధికారులు వారి పరిధిలోని పరిస్థితుల గురించి రిటర్నింగ్ అధికారికి వివరించారు. ఏఆర్వో, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.



# పారిశుధ్యం పై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలి

## మండల ప్రత్యేక అధికారి కేవీఎన్ మూర్తి

**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** పారిశుధ్యం పై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారి అనకాపల్లి జిల్లా డిఎస్ఓ కెవిఎన్ మూర్తి అన్నారు. మండలంలోని చెట్టుపల్లిలో పారిశుధ్య నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా నినాదాలు చేశారు. ప్రజలు పారిశుధ్యం మెరుగుతో పాటు క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలని, సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సూచించారు. ఈ సందర్భంగా నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించండి కాకుండా పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రజల తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి హేమ సుందర్రావు, పంచాయతీ విస్తరణ అధికారి కామేశ్వరరావు సచివాలయ కార్యదర్శి పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక సమస్య



**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** పరిష్కారం కానీ సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలో చర్చించేందుకే ప్రజా ఫిర్యాదుల వ్యవస్థను ప్రభుత్వం రూపొందించిందని మండల ప్రత్యేక అధికారి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కెవిఎన్ మూర్తి అన్నారు. చీడికాడ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి చాంబర్లో మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుందని, అయితే అపరిస్కృత సమస్యలపై వినతులను ఈ కమిటీ ఆధ్వర్యంలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కోఆర్డినేషన్ కమిటీలో చైర్మన్గా ప్రత్యేక అధికారి, కన్వీనర్ గా తహసిల్దార్, సభ్యులుగా ఎంపీడీవో, ఎస్సైలు ఉంటారన్నారు. అపరిస్కృత సమస్యలను ఈ కమిటీ ఆధ్వర్యంలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చడం జరుగుతుందన్నారు. ఈ ప్రజా ఫిర్యాదు వ్యవస్థ ద్వారా బాధితులకు ఫిర్యాదులకు సమయంతో పాటు డబ్బు వృధాను అరికట్టడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ సామరస్యంతో సమస్యలను పరిష్కరించుకునే విధంగా కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి హేమ సుందర్రావు, ఏఎస్ఐ నాగేశ్వరరావు, పంచాయతీ విస్తరణ అధికారి కామేశ్వరరావు, ఆర్ఐ రామారావు బాధితులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీకి మద్దతుగా ఎమ్మెల్యే ముమ్మిడి ప్రచారం

**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** కొవ్వూరు నియోజకవర్గంలోని కొవ్వూరు పట్టణంలో ఉమ్మడి ఉభయజిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కూటమి అభ్యర్థి పేరాభత్తులు రాజశేఖరం కు మద్దతుగా కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మున్సిపల్ హై స్కూల్, పురపాలక సంఘ కార్యాలయము లో ఉద్యోగస్తులను కలిసి కరపత్రాలను అందించి. మొదటి ప్రాధాన్యత ఓటు కూటమి అభ్యర్థికి వేయాలని ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు గొర్రెల శ్రీధర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని సీనియర్ తెలుగుదేశం నాయకులు సూర్యదేవర రంజిత్, జనసేన ఇంచార్జ్ టీవీ రామారావు బోడ పట్ల ముత్యాలరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.





## మరణించిన హెూంగార్డు కుటుంబానికి చేయూత : ఎస్పీ వకుల్ జిందాల్

**విజయనగరం అస్త్రం ప్రతినిధి :** జిల్లా పోలీస్ శాఖలో హెూంగార్డుగా ఎంపికై స్టీల్ ప్లాంట్ లో పని చేస్తున్న బి జగదీశ్వరరావు అనారోగ్య కారణాలతో 2024 డిసెంబర్ 13న మరణించగా వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనేందుకు చేయూతగా హెూంగార్డ్స్ సమకూర్చిన ఒక రోజు డ్యూటీ అలవెన్స్ రూ. 3,25,890 /- ల చెక్కును వారి తల్లి బి హైమావతికి పోలీస్ కార్యాలయంలో ఎస్పీ వకుల్ జిందాల్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కుటుంబ సభ్యులలో ఒకరికి హెూంగార్డుగా నియమించేదుకు కృషి చేస్తామని తెలిపారు. పోలీస్ శాఖలో పని చేస్తూ ప్రమాదవసాత్తు, ఆకస్మికంగా లేదా అనారోగ్యంతో మరణించిన హెూంగార్డ్ కుటుంబాలకు ఆర్ధికంగా నష్టపోయిన సమయంలో హెూంగార్డ్స్ అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఒక రోజు డ్యూటీ అలవెన్స్ మొత్తాన్ని చేయూతగా అందజేయడం అభినందనీయమన్నారు. ఈ తరహా చర్యలు చేపట్టడం వలన పోలీస్ ఉద్యోగుల్లో ఐకమత్యం పెరగడంతో పాటు, వారి కుటుంబాలకు అండగా ఉన్నామన్న భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డ్సు ఇన్చార్జ్ ఆర్ఐ ఆర్.రమేష్ కుమార్, డిపిఓ సూపరింటెండెంట్ ఎ.ఎస్.వి.ప్రభాకరరావు, పోలీసు కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న భూదాతల ఆందోళన



**డుంబ్రిగూడ:- అస్త్రం ప్రతినిధి :** డుంబ్రిగూడ లో ఏకలవ్య పాఠశాల భవనాల నిర్మాణంకు భూములు దానం చేసిన భూదాతలకు న్యాయం చేయాలని కోరుతూ బాధితులు చేపట్టిన ఆందోళన శుక్రవారంతో 15వ రోజుకు చేరుకుంది.పాఠశాల ఆవరణలో టెంటు వేసి దీక్షలు చేపట్టి ఆందోళనచేపడుతున్నారు. కాంగ్రెస్ అరకు నియోజకవర్గ కోఆర్డినేటర్ శెట్టి గంగాధర్ స్వామి పాల్గొని సంఘీభావం తెలిపారు. భూదాతలకు న్యాయం చేయాలనిలేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా దుర్గాలమ్మ అమ్మవారి విగ్రహా, కలశ ప్రతిష్ట

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని ముషిడిపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి విగ్రహం, శిఖర ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గురువారం సాయంత్రం నాలుగు గంటల నుండి తిరువీధి ఉత్సవం, ఊరేగింపు, గణపతి పూజ, జలాధివాసం, యజ్ఞశాల ప్రవేశం జరిగింది. శుక్రవారం ఉదయం 8 గంటల నుండి హెూమములు, పూజలు, ఆలయ శిఖర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి దర్శనం లు, పసుపు కుంకుమలు సమర్పణలు జరిగాయి. అదే విధంగా కోలాటాలు, తప్పిడి గుళ్ళు, మంగళ వాయిద్యాలతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మాజీ సర్పంచులు సోమిరెడ్డి గోవింద, బొడ్డు చిన వెంకట్రావు, దేవరాపల్లి ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.





# గిరిజనుల వెతలు పట్టించుకోని అరకు ఎమ్మెల్యే

పార్టీ కార్యక్రమాలకు ముందు - ఆదివాసీ బ్రతుకులు మనకెందుకు!!

నియోజకవర్గ గ్రామాల రొడ్ల శంకుస్థాపనకు డుమ్మా.

3 కిలోమీటర్ల దూరం డోలిలో హాస్పటల్ కు తరలింపు.

అస్వస్థత లతో బాధపడుతున్న వారికి తప్పని తిప్పలు.

**అల్లూరి జిల్లా, అనంతగిరి, అస్త్రం ప్రతినిధి :** తమ సమస్యల పరిష్కరిస్తారని ఎన్నుకున్న ప్రజాప్రతినిధి తమ సమస్యలను పట్టించుకోకపోవడంతో ఆదివాసి గిరిజనులు తమ వేదనను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. వైసీపీ పార్టీకి చెందిన నేతను ఎమ్మెల్యేగా ఎన్నుకొని తమ గ్రామాలను అభివృద్ధి పరుస్తారు తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని భావించారు. కానీ సామాజిక వర్గం పక్కనపెట్టి హంగు ఆర్భాటాలకు ప్రాధాన్యతమిస్తూ సామాజిక వర్గ ప్రజల సమస్యలను పట్టించుకోని ఎమ్మెల్యే పై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి.అల్లూరి సీతారామరాజు జిల్లా,అనంతగిరి మండలం పినకోట పంచాయతీ రాచకి లం గ్రామంలో గేమ్మెల సింహాచలం (65), జ్వరంతోబాధపడుతున్నారు. వైద్యాధికారి వైద్య సేవలు అందించిన జ్వరం తగ్గడం లేదు. సూకురు దేవుడమ్మ (8) నెలలో నిండు గర్భిణీ పరీక్షల నిమిత్తం పినకోట పిహెచ్సికి వీరిద్దరిని ఆటో ద్వారా తరలించడం జరిగింది. గెమ్మెలి సింహాచలం గత ఐదు రోజుల నుండి జ్వరంతో బాధపడుతున్నారు, పినకోట వైద్య సిబ్బంది రాచకిలం గ్రామాన్ని సందర్శించి వైద్యం అందించిన సరే జ్వరం తగ్గిపోవడంతో పినకోట పీహెచ్సీ కి తరలించడం సూకురు దేవుడమ్మ 8 నెలలో నిండు గర్భిణీ పరీక్ష చేసేందుకు పి నకోట పీహెచ్సీ కి తరలించారు.గత డిసెంబర్ 22న ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేకించి కొండ శిఖర గ్రామాలకు గుమ్మంతి రాచకిలం నుండి రెడ్డి పాడు గ్రామానికి రోడ్డు కై నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. అయినప్పటికీ నేటికీ పనులుప్రారంభించకపోవడంతో ఈ గ్రామాలకు నేటికీ డోలిమోతలు తప్పడం లేదు. గ్రామాలతో పాటు మూడు పంచాయతీలైన పినకోట,జీనబాడు,పెదకోట పరిధిలో గల 11 గ్రామాలు 1500 మంది జనాభా ఈ రోడ్డు ద్వారా ప్రయాణం చేస్తున్నారు.బలగరువు నుండి దాయిర్తి రోడ్డు పనులు నిధులు మంజూరైన పనులు ప్రారంభించకపోవడంతోఈ డోలీ మోతలు మాత్రం తప్పడం లేదు. ఇప్పటికైనా డోలీ మోతలు అరికట్టి రోడ్డు సౌకర్యం కల్పించాలని సూకూరు సింహాచలం గేమ్మెల జమ్మరాజు, ప్రభుత్వనికి,అధికారులకు కోరుతున్నారు.





# ఎన్నికల ఏర్పాట్లపై నోడల్ అధికారులతో సమావేశం



**అనకాపల్లి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై పోలీసు నోడల్ అధికారులతో పోలీసు సూపరింటెండెంటు తుహిన్ సిన్హా తో కలిసి జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ సమావేశం నిర్వహించారు.సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ 2025 ఫిబ్రవరి 27న నిర్వహించే ఎన్నికల నిర్వహణకు జిల్లాలో ఏర్పాట్లు పూర్తిచేయాలని తెలిపారు. జిల్లాలో 24 పోలింగు స్టేషన్లు ఏర్పాటుచేయడం జరిగిందని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ అందించాలని, అవసరమైనన్ని వాహనాలు సేకరించాలని తెలిపారు. బ్యాలెట్ బాక్సులను సిద్దం చేయాలని తెలిపారు. ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం, తిరిగి తీసుకొనుటకు రిషప్షను కేంద్రాలను ఏర్పాటుచేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది సేకరణ, శిక్షణ, సామగ్రి సేకరణ, అనుమతులు మంజూరు, మీడియాకు సంబంధించి ఏర్పాటుచేసిన కమిటీల నోడల్ అధికారులు వారికి అప్పగించిన విధులు ఖచ్చితంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. జనవరి 29నుండి అమలు లోనికి వచ్చిన ఎన్నికలప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా అమలు చేయుటకు నియమించిన 27 బృందాలు, 24 ఫ్లయింగ్ స్క్వాడ్స్ కు చెందిన సిబ్బంది ఎక్కడా ఉల్లంఘనలు జరుగకుండా పర్యవేక్షించాలని, హెూర్డింగులు, ఫ్లెక్సీలు లేకుండా తొలగించాలని ఆదేశించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ప్రతి నిబంధనపై ఎన్నికల సిబ్బంది అవగాహన కలిగి ఉండాలన్నారు. సందేహాలుంటే ఉన్నతాధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు.పోలీసు సూపరింటెండెంటు తుహిన్ సిన్హా మాట్లాడుతూ పోలీసు శాఖ కు సంబంధించి ఎన్నికల నిర్వహణకు కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలప్రవర్తనా నియమావళి అమలు చేయుటకు నియమించిన బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ పర్యవేక్షణ చాలా అవసరమని, ఎక్కడైనా ఉల్లంఘనలు జరిగితె వెంటనే కంట్రోల్ రూం కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ముఖ్యప్రణాలిక అదికారి జి. రామారావు, కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి బి.వి.రాణి, జిల్లా రవాణా అధికారి మహెూహర్, జిల్లా ప్రజా రవాణా కె. పద్మావతి, డి.పి.ఆర్.సి. జిల్లా కోఆర్డినేటర్ నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ఆర్.శిరీషారాణి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.ఇంద్రావతి, జిల్లా సర్వే అధికారి ఎస్. గోపాల రాజా, కలెక్టరేట సూపరింటెండెంట్ లు డి. రాజేశ్వరి, పి.వి.రత్నం, ఎస్.వి.ఎస్.ఎస్.నాయుడు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజల అస్త్రం

శనివారం
8 -2-2025



## డుంబ్రిగూడ మండల వైసీపీ అధ్యక్షునిగా పరుశురామ్

**డుంబ్రిగూడ:అస్త్రం ప్రతినిధి :** వైసిపి డుంబ్రిగూడ మండల అధ్యక్షుడిగా పాంగి పరశురాం నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ కేంద్ర కార్యాలయాల ఉత్తర్వులు జారీ చేసింది. ఆ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అరకు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు నూతన అధ్యక్షులు నియమితులయ్యారు. ఇందులో భాగంగా డుంబ్రిగూడ మండలానికి పాంగి పరశురాంను నియమించినట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు.

## రీ-సర్వేపై సందేహాల నివృత్తికి ప్రత్యేక సెల్ ఏర్పాటు

**జాయింటు కలెక్టరు ఎమ్.జాహ్నవి**



**అనకాపల్లి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** భూ యజమానులకు, సర్వే సిబ్బంది రెవిన్యూ సిబ్బందికి, రి-సర్వేలో వచ్చిన సందేహాలు నివృత్తి చేయడానికి జిల్లా స్థాయిలో జిల్లా సర్వే భూమి" రికార్డుల కార్యాలయము, కలక్టరు ఆఫీసు, అనకాపల్లి లో రీ-సర్వే నిపుణుల సెల్ ( రీసర్వేషల్)ఏర్పాటు చేయడమైనదని జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఎ.పి. రీసర్వే ప్రోజెక్టులో భాగంగా పైలెట్ ప్రోజెక్టుగా మండలానికి ఒక గ్రామంచొప్పున రీ-సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రీసర్వేలో సందేహాల నివృత్తికి ఏర్పాటుచేసిన సెల్ కు రీ-సర్వే నిపుణుల సెల్ ( రీ సర్వే ఎక్స్పెర్ట్ సెల్) అధికారిగా సర్వే ఇనస్పెక్టరు ఎం.ఆర్.పి. బాబును నియమించడం జరిగిందని, సందేహాలు నివృత్తి చేయడానికి 9121622335 నెంబరులో కార్యాలయ పనిదినాలలో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. భూ యజమానులు, సర్వే సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది రి-సర్వేలో వచ్చిన సందేహాలు ఫోన్ చేసి సందేహాలు నివృత్తి చేసుకో వచ్చునని జాయింటు కలెక్టరు తెలిపారు.

## దేవరపల్లి నల్లరాయి క్వారీ పై పిర్యాదు

**నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్ కి వినతి**

**క్వారీపై విచారణ చేసి నిలుపుదల చేస్తామని కలెక్టర్ హామీ**

**అల్లూరి జిల్లా / పాడేరు, అస్త్రం ప్రతినిధి :** పాడేరు మండలం గబ్బంగి గ్రామ పంచాయితీ పరిధిలో దేవరపల్లి, కురెడిమెట్ట, కొత్తబు గ్రామాల సమీపంలో నిర్వహిస్తున్న నల్ల రాయి క్వారీ తక్షణమే నిలుపుదల చేయాలని కోరుతూ 2 గ్రామాల ప్రజలు శుక్రవారం అల్లూరి జిల్లా కలెక్టర్ కి లిఖిత పూర్వ కంగా వినతి పత్రాన్నిఅందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూనల్లరాయి క్వారీ నిర్వహిస్తున్న యజమాన్య%శీ% భారీ బ్లాస్టింగ్ చేయడం వల్ల దుమ్ము ధూళి పంట పొలాల్లో చేరి పంటలు దిగుబడి రాకావడమే కాకుండా ఆ దుమ్ము ధూళి చుట్టుపక్క ప్రజలు పీల్చుకొని అనారోగ్యాల పాలై ఆస్పత్రుల్లో చేరి ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి నెలకొని ఉందని, నల్లరాయి క్వారీ మొదలుపెట్టిన నుండి ఎనిమిది మంది చిన్నారులు, ఇద్దరు గర్భిణులు, ఒక బాలింత మృత్యువాత పడ్డారన్నారని. కొత్తబు, కురిడి మెట్ట గ్రామ గృహాలు పగులు వచ్చాయని, భారీ బ్లాస్టింగ్ సమయంలో ఇళ్లల్లో ఉన్న సమగ్రీ మొత్తం కింద పడుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయని అన్నారు. క్వారీ నిలుపుదల చేసేంతవరకు మా పోరాటం

ఆగదని, మా ప్రాణాలు ప్రాణంగా పెట్టి అయినా నల్లరాయి క్వారీ నిలుపుదల చేస్తామని అన్నారు. క్వారీ మొదలుపెట్టిన నుండి రోజురోజుకి నీరు శాతం నేడు పూర్తిగా తాగడానికి గుక్కెడు నీళ్లు లేక విలవిలలాడుతున్న పరిస్థితి నెలకొని ఉందని, ఆయా గ్రామ ప్రజలు అవేదన వ్యక్తం చేశారు. తాము ఇచ్చిన వినతి పత్రం పై కలెక్టర్ సానుకూలంగా స్పందించి విచారించి తగు న్యాయం చేస్తానాని హామీ ఇచ్చారని అన్నారు. జిల్లా కలెక్టర్ హామీ మాకు ఎంతో ఉత్తేజం ఇచ్చిందని పూర్తి విశ్వాసం ఉందని ఆశ భావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కురిడిమెట్ట, కొత్తబు గ్రామస్తులు పాల్గొన్నారు.







## నేటి నుంచి ఉమామహేశ్వరి దేవి [తీర్థ]

# కళ్యాణ మహోత్సవాలు

**దేవరాపల్లిలో ఐదు రోజులపాటు ఉత్సవాలు**

**ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి**

**చివరి రోజు జిల్లాస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన**

**పలు వీధుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు**

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండల కేంద్రం దేవరాపల్లిలో శ్రీ ఉమామహేశ్వరి దేవి (తీర్థ) కళ్యాణ మహోత్సవాలు శనివారం ( నేటి ) నుంచి ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లును పూర్తి చేశారు. ప్రతి ఏడాది భీష్మ ఏకాదశి రోజు నుంచి ఈ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. శనివారం ఉదయం నుంచి భీష్మ ఏకాదశి సందర్భంగా దేవి ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు పాలాభిషేకం, రుద్రాభిషేకం పూజలు జరుగుతాయి. అదే విధంగా రాత్రి 8 గంటలకు శ్రీ ఉమా మహేశ్వరి దేవి కళ్యాణ మహోత్సవం జరుగుతుందన్నారు. ఈనెల 12న చివరి రోజు జిల్లాస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన పదిమంది విజేతలకు రూ. 20 వేలు, రూ. 18 వేలు, రూ. 16 వేలు, రూ. 14 వేలు, రూ. 12 వేలు, రూ. 10 వేలు, రూ. 8 వేలు, రూ. 6 వేలు, రూ. 4 వేలు, రూ. 2 వేలు చొప్పున నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందని ఎడ్లబల్లుకు ప్రయాణ చార్జీలు నిమిత్తం వెయ్యి రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. అదే రోజు రాత్రికి దేవరాపల్లిలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద, పాత బస్టాండ్ ఇట్లా వారి కాంప్లెక్స్ వద్ద, అంబేద్కర్ కాలనీ కళావేదిక వద్ద, మొండి వీధి వద్ద, శ్రీకృష్ణ కోవెల వద్ద వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతుందన్నారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హాజరుకానున్నట్లు మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు తెలిపారు. ఈ ఉత్సవాలకు భారీ లైటింగ్ తో పాటు భారీ మందుగుండు సామాగ్రి, కోలాటాలు, తప్పిడిగుళ్ళు, మంగళ వాయిద్యాలతో అమ్మవారి ఊరేగింపు అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు. ఈ ఐదు రోజులు దేవి ఆలయం వద్ద అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఉత్సవ కమిటీ తెలిపింది .



## కొయ్యూరు పిఎం జి టి డబ్ల్యూ ఏ పాఠశాలలో స్కౌట్ జెండా ఆవిష్కరణ.

**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి:** కొయ్యూరు మండలంలో గల పిఎం జి టి డబ్ల్యూ ఏ పాఠశాలలోశుక్రవారం బాలురు -1 లో భారత స్కౌట్స్, గైడ్స్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ ఎస్ బి వి మూర్తి జెండా ఆవిష్కరించారు. వ్యాయామ సంచాలకులు పర్యవేక్షణలో కురుసా శివప్రసాద్ స్కౌట్ మాస్టర్ శిక్షణ పొంది శు క్రవారం తమ పాఠశాలలో 32 మంది విద్యార్థులతో ఒక యూనిట్ తయారు చేసి ప్రధాన ఉపాధ్యాయుల ప్రత్యేక ప్రోత్సాహంతో జెండాను ఆవిష్కరించారు. జిల్లాలో ఈ పాఠశాల ప్రథమ స్థానం నిలిచింది అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్కౌట్ అంటే సహాయం చేయుట సేవా దృక్పథం, క్రమశిక్షణ సమయపాలన వంటివి విద్యార్థులకు అలవరుస్తాయని ఆయన ప్రసంగంలో తెలిపారు. ఇందులో ఉపాధ్యాయ సిబ్బంది వసతి గృహ సంరక్షకులు మోహన్ వ్యాయామ సంచాలకులు కురుసా శివప్రసాద్ విద్యార్థులుపాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదం లో అటవీ షెక్షన్ అధికారి మృతి..



**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి :** అల్లూరి జిల్లా చింతపల్లి డివిజన్ కొయ్యూరు మండలం మర్రిపాకలు అటవీ రేంజ్ పరిధిలో సెక్షన్ అధికారిగా పనిచేస్తున్న ఆర్.పోట్టన్న శుక్రవారం రోడ్డు ప్రమాదం లో మృతిచెందారు. శుక్రవారం ఉదయం విధిలు కు వస్తున్న సమయంలో నర్సీపట్నం దగ్గర్లో బస్సు ఢీకొనదం తో మృతి చెందారని అక్కడ స్థానికులు చెప్పారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఆయన స్వగృహం పాడేరు.దఆయన మృతికి ఫారెస్ట్ సిబ్బంది విచారం వ్యక్తం చేసారు.

## క్రీడలతో మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు

**నెహ్రూ యువ కేంద్ర & మై భారత్ శివసేన యూత్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కబడ్డీ వాలీబాల్ రన్నింగ్ షెడ్యూల్ పోటీల నిర్వహణ**



**వేములవాడ(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 07):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో నెహ్రూ యువ కేంద్ర %ఢ% మై భారత్ మరియు శివసేన యూత్ క్లబ్ ఆధ్వర్యంలో తేదీ ఫిబ్రవరి 10 సోమవారం మరియు 11 మంగళవారం రోజున వేములవాడ పరిధిలోని బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్ షెటిల్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. వాలీబాల్ మరియు కబడ్డీ మొదటి బహుమతి వారికి 4 వేల రూపాయల క్రీడా సామాగ్రిని మరియు మెడల్స్ సర్టిఫికెట్ అందించబడును. సెకండ్ విన్నర్ కి ట్రోఫీ మెడల్స్ సర్టిఫికెట్స్ అందించబడును. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులకు సర్టిఫికెట్లు ఇవ్వబడును. ఆసక్తి గల క్రీడాకారులు:: G స్వామికుమార్ 8121459893, మరియు గంగరాజు 84648 36032 లను సంప్రదించగలరని మనవి. స్థలం:- వేములవాడ బైపాస్ రోడ్డు చెన్నమనేని గెస్ట్ హౌస్ పక్కనలి

ప్రజల అస్త్రం

శనివారం
8-2-2025



# క్రీడలతో మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు

## జూనియర్ సివిల్ జడ్జి కే భరత్ చంద్ర

**అస్త్రం న్యూస్, కనిగిరి:** క్రీడలతో మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చునని కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి కే భరత్ చంద్ర అన్నారు. శుక్రవారం కనిగిరి కాస్మోపాలిటన్ క్లబ్ నందు కీ.శే.శ్రీ పులి వెంకట రమణా రెడ్డి జ్ఞాపకార్థంగా రాష్ట్ర స్థాయి లాన్ టెన్నిస్ ఇన్విటేషన్ టోర్నమెంట్ ను కనిగిరి సివిల్ జడ్జి కె.భరత్ చంద్ర, కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఆరోగ్యాన్ని పెంపోందిస్తాయని అన్నారు. ముందుగా పులి రమణ రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించి క్రీడా జండానుఆవిష్కరించారు. అనంతరం టోర్నమెంట్ కొనసాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ జిల్లా లాన్ టెన్నిస్ అధ్యక్షులు డాక్టర్ జీకే మోహన్ రెడ్డి, కనిగిరి సీఐ ఖాజవలి, ఫారెస్ట్ రెంజర్ ఉమా మహేశ్వర్ రెడ్డి కమిషనర్ దానియెల్ జోసెఫ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ రెడ్డి మరియు



కుటుంబ సభ్యులు గుత్తి శ్రీధర్, డాక్టర్ పెరుగు మురళి కృష్ణ, రాధా కృష్ణ రెడ్డి పట్టణంలోని క్రీడా కారులు, పలువురు, క్రీడాభిమానులు, పట్టణ పురప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# డైరీ, టెక్స్‌టైల్ రంగాలలో ఎగుమతుల కోసం చిత్తశుద్ధితో కృషి:జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ





**అస్త్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల:** డైరీ, టెక్స్ టైల్ రంగాలలో ఎగుమతుల కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డిస్టిక్ లెవెల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లా నుంచి ఎగుమతి చేసేందుకు వీలుగా అవకాశం ఉన్న 2,3 ఉత్పత్తులను గుర్తించి వాటిని ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. నాబార్డ్, ఎం.ఎస్.ఎం.ఈ లు, జాతీయ డైయిరీ డెవలప్మెంట్ బోర్డు తో సమన్వయం చేసుకుంటూ పాల ఉత్పత్తులు, సిరిసిల్ల బ్రాండ్ తో వస్త్రాలు తయారు చేసే ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. వీటికి బ్రాండింగ్ కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో యాక్టివ్ గా ఉన్న ఎఫ్.పి.ఓ లకు ఎక్కువ మార్కెటింగ్ అందేలా చూడాలని అన్నారు. మన దగ్గర ఉన్న వస్త్ర పరిశ్రమ నుంచి ఎగుమతులు చేసేందుకు గల అవకాశాలను పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు. టెక్స్ టైల్ రంగంలో ప్రపంచంలో ఎక్కడ ఎంత మేర డిమాండ్ ఉంది, ఎటువంటి వస్త్ర ఉత్పత్తులు ఎగుమతి చేయవచ్చు వంటి వివరాలను పరిశీలించాలని, చేనేత కార్మికులతో రెగ్యులర్ గా సమావేశాలు, ట్రైనింగ్ లు నిర్వహిస్తూ అవగాహన కల్పించాలని అన్నారు. మన దగ్గర యూనిక్ సేలింగ్ పాయింట్ ఉండాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న బి.ఎం.సి పూర్తి స్థాయిలో నడిచేలా చూడాలని, దీనికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పాడి రైతులతో సంప్రదింపులు జరిపి మన దగ్గర పాలు పోసేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కే.వి.ఎస్. శైలజా, పర్సనల్ ప్రైవేట్ సెక్రటరీ,O/o అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్స్, కామర్స్ %డ% ఇండస్ట్రీ మంత్రిత్వ శాఖ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి.రవీందర్ రెడ్డి, సాగర్, ఏ.డి. హ్యాండ్లూమ్స్ & టెక్స్టైల్, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్,లీడ్ బ్యాంకు మేనేజర్ టి.ఎన్.మల్లి ఖార్జున్, టెక్స్టైల్ పార్క్ పరిశ్రమల అసోసియేషన్ అధ్యక్షుడు అన్నల్ దాస్ అనిల్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు. టి.హనమంతు,ఎం.ఏభారతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వవలసిందే : బీసీ రాష్ట్ర నాయకురాలు చీకూరి లీల గౌడ్

**సూర్యాపేటజిల్లాబ్యూరో, ఫిబ్రవరి 7,(అస్త్రం న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి. ఇటీవల ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన కుల గణన లో బీసీ లు 56 శాతం పైగా గతంలో మాట ఇచ్చిన ప్రకారం 42శాతం రిజర్వేషన్ ఇచ్చి ఎన్నికలు జరపాలి . తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కులగణన సర్వే లో పారదర్శకత లేదు బీసీ జనాభాను దాదాపు 40లక్షలు జనాభాను తక్కువ చేసి చూపించారు బీసీ విద్యార్థులకు అన్యాయం జరిగే సర్వే రిపోర్ట్ ను తక్షణమే పక్కన పెట్టాలని డిమాండ్ చేస్తున్నాము. అదే విధంగా బీసీ లు 52 శాతం నుండి 46 శాతం తగ్గినట్టుగా చూపటం దారుణమని, తక్షణమే వాస్తవాలతో కూడిన సర్వేను చేసి రాహుల్ గాంధీ మాట ప్రకారం బీసీ కులాలకు న్యాయము చేయాలి. బీసీ నాయకురాలు విన్నపం ఒక పోరాటం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి గౌడ్ పత్రికా ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





## జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి - జడ్జి కె. భరత్ చంద్ర

**అస్త్రం న్యూస్, కనిగిరి:** మార్చి 8 న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతం చేయాలని కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి కే భరత్ చంద్ర అన్నారు. శుక్రవారం కోర్టు ఆవరణలో కనిగిరి కోర్టు పరిధిలో నీ పోలీస్ సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి కె. భరత్ చంద్ర మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని, కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోనే లా చూడాలని పోలీస్ వారిని ఆదేశించారు. వాది, ప్రతివాదులకు లోక్ అదాలాత్ పై అవగాహన కలిగించి ఈ జాతీయ లోక్ అదాలత్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోని కేసులను పరిష్కరించుకోనే విధంగా పోలీస్ వారు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కోర్టు పరిధిలోని పోలీస్ సిబ్బంది, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.


## అయ్యప్ప ఆలయంలో వైభవంగా ప్రాణప్రతిష్ఠ

### ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



అస్త్రంప్రతినిధి :ఇల్లంతకుంట:రాజన్న సిరిసిల్ల జిల్లా మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం వైభవంగా నిర్వహించిన ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ అయ్యప్ప ఆలయ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. గురుస్వాములు, వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి, ఎంపీపీ మాజీ ఊట్కూరి వెంకట రమణా రెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, పార్టీ నాయకులు పసుల వెంకటి, అంతగిరి వినయ్ కుమార్,మామిడి నరేష్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, మల్లేషం, కాసిపాక రమేశ్, శ్రీనివాస్, ఎం.రాజు,చిట్టి ప్రదీప్ రెడ్డి,మధు,యశ్వంత్, సాయివర్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి



**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 07):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాలతో అనంతపల్లి గ్రామానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసినట్లు బోయినిపల్లి మండలం కార్యదర్శి అల్వాల ధర్మయ్య, తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా ప్రతినిధి జాగిరి వెంకటేష్, తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. దీనిపై గ్రామస్తులు, లబ్ధిదారులు.. స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల అస్త్రం

శనివారం
8 -2-2025



# మాజీ ఎమ్మెల్యే తో మాకు ప్రాణహాని ఉంది

**ప్రభుత్వ ఉద్యోగాలు ఇపిస్తానంటూ లక్షల్లో డబ్బులు వసూళ్లు చేస్తున్నాడు.**

**డబ్బులు అడుగుతే చంపుతానని గన్ తో బెదిరించాడు**

**కటకం మృత్యుంజయం బాధితులు**

**అస్త్రం ప్రతినిధి** :రాజన్న సిరిసిల్ల అంబేద్కర్ విగ్రహం దగ్గర మృత్యుంజయం బాధితులు ఈరోజు నిరసన వారు మాట్లాడుతూ గంభీరావుపేట మండలంలో మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం పేదల భూములను కబ్జా చేస్తున్నాడు, ప్రభుత్వ ఉద్యోగాలు ఇపిస్తానంటూ లక్షల్లో డబ్బులు వసూళ్లు చేస్తున్నాడు. ఖాళీ భూమి కనిపిస్తే చాలు, లిటికేషన్ సృష్టించి కబ్జాలు పెడుతున్నారు. 50 సంవత్సరలా నుండి ఉంటున్న ఇండ్లను కూల్చివేస్తాను అంటూ బెదిరింపులు ఇతని అరాచకాలతో చాలామంది మరణించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి మాకు న్యాయం చేయాలని మనవి వ్యాపారవేత్తలవద్ద దగ్గర మెటీరియల్ తీసుకొని డబ్బులు అడుగుతే చంపుతానని గన్ తో బెదిరించాడు. ఇయ్యాల ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాకోసం నాలుగు సార్లు కాల్ చేశాడంటూ, కలెక్టర్ గాడు మాట్లాడిన ఇంత సేపు మాట్లాడాను అంటూ... గౌరవ కలెక్టర్ పైన మృత్యుంజయం దురుసు మాటలు. గంభీరావుపేట్ సెటిల్మెంట్ లో నేను ఒక ఫోన్ చేస్తే బోచ్చు నాలుగు లక్షలు ఇస్తారు అంటూ మృత్యుంజయం మాటలు. కటకం మృత్యుంజయం పై విచారణ కమిటీ వేసి న్యాయం చేయాలి. బాధితులు పేర్లు భోజనగారి శంకర్ కొప్పు అమృత మారవేణి దేవలక్ష్మి, ఐత సంతోష్ మహబూబ్ మెట్టపెల్లి ఆంజనేయులు ఆంజనేయులు రాజు చిట్టీపల్లి నాంపల్లి మేకర్తి మల్లేశం మిట్టపెలి బాలరాజు, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారులు మారవేణి రంజిత్ కుమార్. తెలిపారు

# దేవరపల్లి నల్లరాయి క్వారీ పై పిర్యాదు

**నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్ కి వినతి**

**క్వారీపై విచారణ చేసి నిలుపుదల చేస్తామని కలెక్టర్ హామీ**



**అల్లూరి జిల్లా / పాడేరు, అస్త్రం న్యూస్:** పాడేరు మండలం గబ్బంగి గ్రామ పంచాయితీ పరిధిలో దేవరపల్లి, కురెడిమెట్ట, కొత్తబు గ్రామాల సమీపంలో నిర్వహిస్తున్న నల్ల రాయి క్వారీ తక్షణమే నిలుపుదల చేయాలని కోరుతూ 2 గ్రామాల ప్రజలు శుక్రవారం అల్లూరి జిల్లా కలెక్టర్ వారికి లిఖిత పూర్వ కంగా వినతి పత్రాన్నిఅందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ... నల్లరాయి క్వారీ నిర్వహిస్తున్న యజమాన్య%శీ% భారీ బ్లాస్టింగ్ చేయడం వల్ల దుమ్ము ధూళి పంట పొలాల్లో చేరి పంటలు దిగుబడి రాకావడమే కాకుండా ఆ దుమ్ము ధూళి చుట్టుపక్క ప్రజలు పీల్చుకొని అనారోగ్యాల పాలై ఆస్పత్రుల్లో చేరి ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి నెలకొని ఉందని, నల్లరాయి క్వారీ మొదలుపెట్టిన నుండి ఎనిమిది మంది చిన్నారులు, ఇద్దరు గర్భిణులు, ఒక బాలింత మృత్యువాత పడ్డారన్నారని. కొత్తబు, కురిడి మెట్ట గ్రామ గృహాలు పగులు వచ్చాయని, భారీ బ్లాస్టింగ్ సమయంలో ఇళ్లల్లో ఉన్న సమగ్రీ మొత్తం కింద పడుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయని అన్నారు. క్వారీ నిలుపుదల చేసేంతవరకు మా పోరాటం ఆగదని, మా ప్రాణాలు ప్రాణంగా పెట్టి అయినా నల్లరాయి క్వారీ నిలుపుదల చేస్తామని అన్నారు. క్వారీ మొదలుపెట్టిన నుండి రోజురోజుకి నీరు శాతం నేడు పూర్తిగా తాగడానికి గుక్కెడు నీళ్లు లేక విలవిలలాడుతున్న పరిస్థితి నెలకొని ఉందని, ఆయా గ్రామ ప్రజలు అవేదన వ్యక్తం చేశారు. తాము ఇచ్చిన వినతి పత్రం పై కలెక్టర్ సానుకూలంగా స్పందించి విచారించి తగు న్యాయం చేస్తానాని హామీ ఇచ్చారని అన్నారు. జిల్లా కలెక్టర్ హామీ మాకు ఎంతో ఉత్తేజం ఇచ్చిందని పూర్తి విశ్వాసం ఉందని ఆశ భావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కురిడిమెట్ట, కొత్తబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు





# వరల్డ్ కప్ ఖో- ఖో పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన శివారెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

**అస్త్రం న్యూస్, కనిగిరి :** ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో జనవరి 13 నుంచి 19 వరకు జరిగిన మొదటి వరల్డ్ కప్ ఖో- ఖో పోటీల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం ఈదర గ్రామం కు చెందిన పోతిరెడ్డి శివారెడ్డి భారత ఖో- ఖో జట్టుకు ప్రాతినిధ్యం వహించి మంచి క్రీడా ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. ఈ సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు, రాష్ట్ర ఖో- ఖో సంఘం చీఫ్ పాట్రన్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ప్రత్యేకంగా వారిని అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఖో- ఖో సంఘం కార్యదర్శి ఎం. సీతారామ రెడ్డి అధ్యక్షులు టి.ఎస్.ఆర్. కే. ప్రసాద్ మాట్లాడుతూ 2023 సంవత్సరము లో గోవాలో జరిగినటువంటి 37వ జాతీయ క్రీడల్లో మన రాష్ట్ర పురుషుల ఖో- ఖో జట్టు కాంస్య పథకం సాధించడం జరిగిందన్నారు. ఈ పథకం సాధించిన సందర్భంగా అప్పటి ప్రభుత్వం ఒక్కొక్క క్రీడాకారుడుకు 3 లక్షల చొప్పున నజరానా ప్రకటించడం జరిగింది తప్ప అది కార్యరూపం దాల్చ లేక పోయిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారం లోకి రాగానే విషయాన్ని తెలుసుకొని శ్యాప్ చైర్మన్ రవి నాయుడు చొరవ చేపట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ల గలిగారన్నారు. ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు మరియు ఎం. రాంప్రసాద్ రెడ్డి క్రీడా శాఖ మంత్రివర్యులు వెంటనే స్పందించి క్రీడాకారులకు రావాల్సిన నజరానాను అకౌంట్లోకి నేరుగా జమ చేయడం జరిగిందన్నారు . ఈ సందర్భంగా రాష్ట్ర ఖో- ఖో సంఘం తరపున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఖో- ఖో సంఘం కార్యదర్శి బి. కాశీ విశ్వనాథరెడ్డి, ఏషియన్ ఖో- ఖో గోల్డ్ మెడల్ క్రీడాకారుడు శివనాగిరెడ్డి పాల్గొన్నారు.

# అక్రమగా మట్టి తవ్వకాలు పట్టించుకోని అధికారులు





**అస్త్రం ప్రతినిధి** :మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండలంలోని ఇందారం రహదారి సమీపంలో ఓపెన్ కాస్టు మట్టి గుట్టల మధ్య ఉన్నా రామారావు పేటలో కొంతకాలంగా అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతున్నారు అనుమతుల పేరిట రాత్రి, పగలు లేకుండా ఇష్టారాజ్యంగా జేసీబీ లతో మట్టి తవ్వుతూ మంచిర్యాల సిసిసి నస్పూర్, గోదావరిఖని , ఎన్ టి పి సి ప్రాంతాలకు లారీల ద్వారా మట్టి తరలిస్తున్నారు సుమారుగా రోజుకి 100 నుంచి 150 ట్రిప్పులు చేరవేస్తున్నారు ఒక్కొక్క ట్రిప్పుకు గాను 5000 రూపాయలు తీసుకుంటూ అక్రమంగా తరలిస్తున్నారు కాచంపల్లి గ్రామ శివారులోని సుమారుగా 129 ఎకరాల భూమిని సింగరేణి అవసరాలకు ఓబీ అవసరాలకు రైతుల వద్ద రైతులకు ఆ భూమి పరిహారం అందించలేదు భూమి ఎలాగో ఓపెన్ కాస్ట్ లో ముంపుకునకు గురవుతుండగా రైతులకు ధర్నాలకు మట్టిని అమ్ముకొని అక్రమార్కులు మట్టి తవ్వకాలు చేస్తూ రైతులకు ఎంతో కొంత చెల్లించి తవ్వకాలు చేస్తున్నారు దీనికి మైనింగ్ అధికారులు అనుమతి తీసుకున్నప్పటికీ నీబంధనకు విరుద్ధంగా రాత్రి పగలు మట్టి తవ్వకాలు చేస్తున్నారు బుధవారం రాత్రిపూట మట్టి తవ్వుతున్న మైనింగ్ ఏఈ గాని డే గాని ఎవరు స్పందించడం లేదు దీనికి ఎన్ని క్యూబిక్ మీటర్లు పర్మిషన్ ఇచ్చారో కూడా తెలియదు ఏమన్నా అంటే మాకు పర్మిషన్స్ ఉన్నాయి అని కనీసం వే బిల్లు కూడా చూపించలేక బెదిరింపులకు దాడులకు పాల్పడుతున్నారు అదేవిధంగా మట్టి జార చేస్తున్న ఏ ఒక్క లారీలకు పర్మిట్ లేకుండా ఇన్సూరెన్స్ ఫిట్నెస్ లేకుండా ఉన్న లారీలతో మట్టి రవాణా చేయడం దీనికి ఆర్టీవో అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్టుగా మామూళ్ల మత్తులో చూస్తూ ఊరుకోవడం జరుగుతుందిదీనికి వ్యాపారులు రాత్రికి రాత్రే మట్టి తవ్వకాలు నిలిపివేశారు నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేపట్టడం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులకు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగినది ఈ విషయంపై తాసిల్దారు వనజా రెడ్డి పై వివరణ కోరగా అక్రమంగా మట్టి తవ్వకాలు వాసవేమని అక్కడికి వెళ్లి రెండు జేసీబీ లను స్వాధీనం చేసుకొని మైనింగ్ పోలీస్ శాఖకు అప్పగించడం జరిగినది

# కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి, భూమి లేని నిరుపేదలకు అందజేయాలి

**తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు .జాతీయ బీసీ సంక్షేమ సంఘం వేములవాడ అర్బన్ మండల శాఖ**

అస్త్రంప్రతినిధి:వేములవాడ : జాతీయ బీసీ సంక్షేమ సంఘం వీర్నపల్లి మండల అధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మ్యాకల పరుశు రాం,చేతుల మీదుగా,తాసిల్దార్ వేములవాడ అర్బన్ కి.ధరణి అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు జిల్లాలోని కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి, ఒక కమిటీ వేసి ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా, అర్హులైన నిరుపేదలకు ఇవ్వవలసిందిగా మనవి.మా మనవి ఏమనగా ధరణి అమలులోకి వచ్చినప్పటి నుండి అనగా 2020 నుండి 2025 వరకు జిల్లాలోని ప్రతి గ్రామాలలో ఉన్న కొందరు రాజకీయ.నాయకులు,సంపన్నులు,మరికొందరు వ్యక్తులు, ఇతరులు,వారి స్వాలాభం కోసం, ప్రభుత్వ భూములు అనగా (అసైన్డ్ భూములు, లావని భూములు, పోరంబోకు భూములు, స్వాతంత్ర్య సమరయోధుల భూములు, బంజరు భూములు, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములు, నిరుపయోగం ఉన్న భూములు, ప్రభుత్వానికి సంబంధించిన ఇతరత్ర భూములు ) నిరుపేదలకు చెందవలసిన ప్రభుత్వ భూములను కబ్జాలు గురైనవి కావున, ఈ ప్రభుత్వ భూములను గుర్తించటానికి జిల్లాస్థాయిలో ఒక కమిటీ వేసి, కబ్జాలకు గురియినా ప్రభుత్వం భూములపై విచారణ జరిపిపించి వెంటనే ఆ ప్రభుత్వం భూములను గుర్తించాలని మనవి చేస్తున్నాము. మళ్ళీ ఆ ప్రభుత్వం భూములు కబ్జాలకు కాకుండా చూడాలని కోరుతున్నాము.అలాగే ఈ ప్రభుత్వ భూములను అర్హులైన నిరుపేదలకు, ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా ఉండాలి కోరారు. ఇట్టి




కార్యక్రమంలో జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు కాసర్ల అరుణ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మారవేని మహేష్ యాదవ్ మండల కార్యదర్శి రమేష్ సంకెపల్లి ఉపాధ్యక్షులు నాగరాజ్ బీసీ నాయకులు దానే వేణు నాయకులు పాల్గొన్నారు..



# సారా బట్టి పై దాడి 100 లీటర్ల పులుపు ధ్వంసం

### ఒకరి అరెస్టు

**దేవీపట్నం అస్త్రం ప్రతినిధి:** నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 100 లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి ఉన్న డ్రమ్మును, ఒక బాణను ధ్వంసం చేసి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకునే కేసు నమోదు చేశామని ఎస్ఐకే షరీఫ్ తెలిపారు.అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం దేవారం గ్రామ శివారులో అక్రమంగా నాటు సారా తయారీ జరుగుతుందని వచ్చిన సమాచారమేరకు దేవీపట్నం ఎస్సై తన సిబ్బందితో సారా బట్టి పై దాడులు జరిపారు.ఆ బట్టి వద్దే సారా కాసేందుకు సిద్ధంగా ఉన్నా బానను, డ్రమ్మును ధ్వంసం చేసి సారా గాడి పొయ్యిలోనే అగ్గిమంట వెసి కాల్చారు. అక్కడే 15 లీటర్ల నాటు సారాను గుర్తించారు.నాటు సార తయారుచేసిన నిందితుడిని అద్దపులోగా తీసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా దేవీపట్నం ఎస్ఐకే షరీఫ్ మాట్లాడుతూ మండలంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిపిన వాటిని ప్రోత్సహించిన ఎంతటి వారిపైనైనా శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి గెలిపించండి



**దేవీపట్నం.ఫిబ్రవరి 7 అస్త్రం ప్రతినిధి:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవిపట్నం మండలం లో గ్రాడ్యుయేట్స్ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి అయినటువంటి పేరబత్తుల రాజశేఖరం టీడీపీ పరిశీలకర్త శ్రీనివాసు ఇందుకూరుపేట టీడీపీ పార్టీ కార్యాలయం లో టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నాయకులు చర్చించుకుని ఇందుకూరుపేట హైస్కూ ఉపాధ్యాయులకు ఫాంప్లేట్ ఇచ్చి తమ ఏమ్యూల్యమైన రాజశేఖరం కి 1 ఒకటో నెంబర్ బ్యాలెట్ పైన అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు చారపు వెంకటరాయుడు, ప్రధానకార్యదర్శి కొమరం దొరబాబు, మీడియా కోఆర్డినేటర్ కారం దుర్గాప్రసాద్, సారపు ఉదయ్ కిరణ్, పాల్గొనగా టీడీపీ మండల అధ్యక్షుడు బుజ్జిబాబు, మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్ రావు,మాంద్రు మధుసూదన్ రావు, కష్టడ్ ఇంచార్జ్ మాగాపు బాబురావు, కారం పోసమ్మ,ముచ్చు చిన్ని, కీర్తి గంగరాజు బీజేపీ ప్రధాన కార్యదర్శి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.





# వేసవి దృష్ట్యా జిల్లాలో ఎక్కడా త్రాగునీటికి ఇబ్బంది కలగకుండా దృష్టి సారించాలలి: జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్

వేసవి దృష్ట్యా జిల్లాలో ఎక్కడా త్రాగునీటికి ఇబ్బంది కలగకుండా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. స్థానికంగా ఉన్న నీటి వనరులు, అవసరాన్ని బట్టి అదనంగా సమకూర్చేందుకు తీసుకోవలసిన చర్యలపై సత్వరమే వాటర్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. ఆయా అంశాలపై శుక్రవారం ప్రకాశం భవనములోని తన చాంబర్లో సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ శ్రీ.ఆర్.గోపాలకృష్ణతో కలిసి సమీక్షించారు. గ్రామాలు, వార్డుల వారీగా అందుబాటులో ఉన్న నీటి వనరులను గుర్తించడంతో పాటు ఏప్రిల్ నెల వరకు ఎంత మేరకు నీరు అవసరమో వాటర్ ఆడిట్ నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. వచ్చే సోమ , మంగళవారాలలో సచివాలయ స్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఈ పని పూర్తిచేసేలా పర్యవేక్షణ చేయాలని ఆమె దిశానిర్దేశం చేశారు. బుధ, గురువారాలలో మండల స్థాయిలో ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ. లు, ఎం.పి.డీ.ఓ. లు వీటిని వెరిఫై చేయాలని కలెక్టర్ చెప్పారు. అనంతరం శుక్రవారం నాటికి తనకు నివేదించాలని ఆర్డబ్ల్యుఎస్ఎస్.ఈ. బాలశంకర్ రావుకు స్పష్టం చేశారు. క్రాష్ కార్యక్రమంలో భాగంగా చేతి పంపుల మరమ్మతులు , సిపిడబ్ల్యూఎస్ పథకాల కింద అవసరమైన మరమతులపై తక్షణమే దృష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. అవసరమైన విడిభాగాలను సమకూర్చుకునేందుకు టెండర్లను పిలవడంపై దృష్టి పెట్టాలని అన్నారు.



**కలెక్టరేట్లో కాల్ సెంటర్**

తాగునీటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడానికి ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రకాశం భవనంలో ప్రత్యేక కాల్ సెంటర్ ను తక్షణమే ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ , పంచాయతీరాజ్, మున్సిపల్, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బందిని ఈ కాల్ సెంటర్లో విధులకు కేటాయించాలని చెప్పారు. కాగా, ఇందుకోసం 9100121605 నెంబరును కేటాయించినట్లు అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్ కు తెలిపారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ శ్రీ.సహదిత్ వెంకట్ త్రివినాగ్ , కనిగిరి ఇంచార్జ్ ఆర్డిఓ ఎం.వెంకట శివరామరెడ్డి, డిపిఓ వెంకట నాయుడు, జెడ్పి సీఈవో చిరంజీవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.


# సైకో మారడమే జగన్ 2.0 : మంత్రి సంధ్యారాణి

## జగన్ గుర్తించి తెలుసు కనుకనే వైఎస్ షర్మిల్, విజయలక్ష్మి దూరంగా ఉన్నారు



**అమరావతి,** సైకో జగన్‌గా మారడమే జగన్ 2.0 అని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి విమర్శించారు. శవం లేస్తే కానీ బయటకు రాని దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని ఆరోపించారు. వైఎస్ విజయలక్ష్మి, షర్మిల ఆయుష్షు గట్టిది కాబట్టే జగన్‌కు దూరంగా ఉంటున్నారని చెప్పారు. జగన్ తీరు మారకుంటే.. ప్రజలే జగన్‌ను ఏపీ నుంచి బయటకు గెంటుతారని అన్నారు. ప్రజలు తాడేపల్లి ప్యాలెస్‌ను ముట్టిడించే పరిస్థితిని.. జగన్‌రెడ్డి తెచ్చుకోవద్దని మంత్రి గుమ్మడి సంధ్యారాణి హెచ్చరించారు. ఆత్మలతో మాట్లాడే జగన్ మానసిక పరిస్థితి అందరికీ తెలిసిందేనని విమర్శించారు. లండన్‌లో తెచ్చుకున్న మందులు పని చేయట్లేదని జగన్ మానసిక పరిస్థితి చూస్తే అర్థమవుతోందని అన్నారు. జగన్ మానసిక పరిస్థితికి జాలిపడి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యానికి తాను సిఫార్సు చేస్తానని చెప్పారు. సీఎం రిలీఫ్ ఫండ్ సాయంతోనైనా జగన్ ఓ మంచి డాక్టర్‌కు చూపించుకోవాలని హితవు పలికారు. అబద్ధాల్లో ఆస్కార్ పొందే సైకో జగన్మోహన్ రెడ్డి అని ఆక్షేపించారు. అసెంబ్లీకి వెళ్లి మాట్లాడమని జగన్‌ను ప్రజలు ఎన్నుకుంటే... అసెంబ్లీకి ఎందుకు రావట్లేదని ప్రశ్నించారు. జగన్‌కు పిచ్చి ఏ స్థాయిలో ముదిరిందో అర్థమవుతోందన్నారు. ఐదేళ్లు అసభ్యంగా మాట్లాడిన జగన్ నోట నీతులు విని ప్రజలు అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. జగన్‌కు విశ్వసనీయత అనే పదం తెలుగులో రాయటం రాదు, ఇంగ్లీషులో అర్థం తెలీదని మంత్రి గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అద్దం కిలో 56 మందికి రూ.77 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంపిణీ చేశారు. జగన్ ఐసీయూలో పెట్టిన ఆరోగ్యశ్రీకి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఊపిరి పోసిందని చెప్పారు. జగన్ 1.0కే ప్రజలు బెంబేలెత్తి 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. జగన్ 2.0 ఎంత దారుణంగా ఉంటుందో అని ప్రజలు ఆయనకు ఎదురు దండాలు పెడుతున్నారని అన్నారు. ప్రజలు ఇచ్చిన 11 సీట్లతో అయినా జగన్ రెడ్డి యుద్ధం చేయాలని చెప్పారు. పిరికి వాడిలా అసెంబ్లీలో మైకు ఇవ్వడం లేదని జగన్ కుంటి సాకులు చెబుతున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు.

# నీతి ఆయోగ్‌తో సీఎం చంద్రబాబు భేటీ



**అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరి నేతృత్వంలోని బృందం సమావేశమైంది. భేటీ కోసం శుక్రవారం ఉదయం సచివాలయానికి చేరుకుంది నీతి ఆయోగ్ బృందం. ఈ సందర్భంగా సుమన్ బేరీ నేతృత్వంలోని నీతి ఆయోగ్ ప్రతినిధి బృందానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులతో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ భేటీ అవనున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వికసిత్ ఏపీ - 2047 విజన్ డాక్యుమెంట్‌పై చర్చించనున్నారు. ఏపీలో అమలు చేస్తోన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై భేటీలో చంద్రబాబు, పయ్యావుల చర్చించనున్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలే 16వ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ పనగారియాను సీఎం చంద్రబాబు, పయ్యావుల కలిసిన విషయం తెలిసిందే. నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంలో కీలక బృందం ఈరోజు ఏపీకి వచ్చారు. ఏ.ముత్తు కుమార్ ఐఏఎస్, పార్థసారథి రెడ్డి ఐఏఎస్. కె. కిషోర్ భేటీలో పాల్గొన్నారు. అలాగే నీతిఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీ ఈ భేటీకి ప్రాతినిధ్యం వహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, వికసిత్ ఏపీ- 2047 విజన్ డాక్యుమెంట్‌పై ప్రధానంగా చర్చించనున్నారు. ఏపీకి ఉన్న అప్పులు వాటితో పాటు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై సమావేశంలో చర్చ జరుగనుంది. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితిని వారికి వివరించనున్నారు. 16వ ఫైనాన్స్ కమిషన్‌ను కూడా కలిసిన నేపథ్యంలో రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రప్పించుకోవడంతో పాటు పన్నుల్లో వాటా, వివిధ కేంద్ర ప్రయోజిత పథకాల్లో రావాల్సిన వాటాలపైన రాష్ట్రం తీసుకుంటున్న చర్యలు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై వీరి భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగే అవకాశం ఉంది.